నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
17 జనవరి 2024
పేజీలు 8

**భూమిని చల్లబరిచే ఖనిజం**

గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌కు చెక్ పెట్టే ఖనిజాన్ని కనుగొన్నట్లు అమెరికా సైంటిస్టులు డిసెంబర్ 5న వెల్లడించారు. వీరు సముద్ర గర్భంలో ఉత్పత్తి అయ్యే స్మెక్టైట్ ఖనిజాన్ని గుర్తించారు. దీనికి భూమిని చల్లబరిచే శక్తి ఉందని పేర్కొన్నారు. ఇది గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌కు కారణమవుతున్న కార్బన్‌ను సంగ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉందని తేల్చారు. భూగ్రహాన్ని చల్లబర్చడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని కనుగొన్నారు.

# మా ఇల్లు అనే పదాన్ని విద్యార్థి మా+ఇల్లు అని చెప్పడం ఏ లక్ష్యం?

డిసెంబర్ 20వ తేదీ 7వ పేజీ తరువాయి..

**భాష – ప్రయోజనాలు**

- భాష ప్రధాన ప్రయోజనం – భావ వినిమయం
- భావ వినిమయానికి సహకరించే నైపుణ్యాలు రెండు రకాలు. అవి..
  1) భావ గ్రహణం/ స్వీకరణ
  2) భావ వ్యక్తీకరణ/ అభివ్యక్తి
- భావ గ్రహణానికి ఉపయోగపడే నైపుణ్యాలు– శ్రవణం, పఠనం
- భావ వ్యక్తీకరణకు ఉపయోగపడే నైపుణ్యాలు– భాషణం, లేఖనం

**భావ వినిమయ ప్రయోజనాలు**

1) భావ గ్రహణం: ఎ) శ్రవణం బి) పఠనం
శ్రవణం: ప్రకాశం, ఆత్మగతం
పఠనం: ప్రకాశం, ఆత్మగతం
2) భావ వ్యక్తీకరణం:
ఎ) భాషణం బి) లేఖనం
భాషణం: ప్రకాశం, ఆత్మగతం
లేఖనం: ప్రకాశం, ఆత్మగతం

**మౌఖిక అభివ్యక్తి**

- ముఖయంత్రం ఆధారంగా అర్థవంతంగా ధ్వని సంకేతాల ద్వారా జరిగే భావ వ్యక్తీకరణ. దీన్నే మౌఖిక అభివ్యక్తి అంటారు.
- ఎదుటివారికి భావ వ్యక్తీకరణ చేయడానికి ఉపకరిస్తుంది.
- మౌఖిక అభివ్యక్తి– ప్రకాశం, ఆత్మగతం
- ఎదుటి వారికి చెప్పేటప్పుడు బహిర్గతంగా మాట్లాడేదాన్ని ప్రకాశ భాషణం అంటారు.
- వ్యక్తి ఒంటరిగా ఉన్నప్పుడు, భావ స్పష్టత లేనప్పుడు తనలో తాను మాట్లాడుకోవడం– ఆత్మగత భాషణం

**లిఖిత అభివ్యక్తి**

- ధ్వని సంకేతాలకు భౌతిక ఆకృతిని కల్పించి అక్షర రూపంలో వ్యక్తీకరించడమే లేఖనం.
- ఇది ఎక్కడ ఉన్న వారికైనా, తరతరాల వారికైనా అందించడానికి సహాయం చేస్తుంది.
- దినచర్య పుస్తకాలు రాయడం ఆత్మగత లేఖనం
- పుస్తకాల్లో, పత్రికల్లో లేఖలు ప్రకటించడం ప్రకాశ లేఖనం

**బిట్స్**

1. దినచర్య (డైరీ) పుస్తకాలు రాయడం? (4)
   1) భాషణంలో ప్రకాశం
   2) లేఖనంలో ప్రకాశం
   3) శ్రవణంలో ఆత్మగతం
   4) లేఖనంలో ఆత్మగతం
2. ప్రార్థనా సమావేశంలో వార్తాపత్రికలు చదవడం.. (3)
   1) భాషణంలో ఆత్మగతం
   2) పఠనంలో ఆత్మగతం
   3) పఠనంలో ప్రకాశం
   4) లేఖనంలో ఆత్మగతం
3. నాటకాల్లో విష్కంబన అనేది
   జ: భాషణంలో ఆత్మగతం
4. బోయి భీమన్న జానపదుని జాబు (ఉత్తరాలు) అనే అంశం దేనికి చెందింది?
   జ: లేఖనంలో ప్రకాశం

**భాష – విస్తృత ప్రయోజనాలు**

- భాష విస్తృత ప్రయోజనాలు రెండు రకాలు. అవి..
  1) వ్యక్తిగత ప్రయోజనం
  2) సామాజిక ప్రయోజనం
- వ్యక్తిగత ప్రయోజనాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు. అవి..
  1) సాంకేతిక ప్రయోజనం
  2) ఉద్దీపన ప్రయోజనం
- సాంకేతిక, ఉద్దీపన ప్రయోజనాలుగా వర్గీకరించింది– రిచర్డ్, ఒగ్డెన్
- సాంకేతిక ప్రయోజనాన్ని అల్ప ప్రయోజనం గాను, ఉద్దీపన ప్రయోజనాన్ని అధిక ప్రయోజనంగా వర్గీకరించింది– హెన్రీ వెండ్

**సాంకేతిక ప్రయోజనం**

- సాంకేతిక ప్రయోజనం జ్ఞానాత్మక రంగానికి చెందింది
- సాంకేతిక ప్రయోజనం బుద్ధి గమ్యమైంది
- సాంకేతిక ప్రయోజనం విద్యార్థికి అవసరమైన విజ్ఞాన శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, పారిభాషిక పదాలు మొదలైన వాటిలో అధ్యయనం చేయడానికి సాంకేతిక ప్రయోజన సహకారిగా ఉంటుంది.
- శాస్త్రవేత్తలు, మేధావులు, విద్యావేత్తలకు సాంకేతిక ప్రయోజనం అందుబాటులో ఉంటుంది.

**ఉద్దీపన ప్రయోజనం**

- ఇది హృదయానికి సంబంధించింది.
- ఉద్దీపన ప్రయోజనం భావావేశ రంగానికి చెందింది.
- ఉద్దీపన ప్రయోజనం సృజనాత్మకతకు సంబంధించింది
- దీన్ని సాహితీవేత్తలు, రచయితలు, కళాకారులు ఎక్కువగా ఉపయోగిస్తారు
- సర్వకాలాల్లో సార్వజనీకం ఆమోదించేదే ఉద్దీపన ప్రయోజనం

**భాష విస్తృత ప్రయోజనాలు**

1) వ్యక్తిగత ప్రయోజనం
ఎ) సాంకేతిక ప్రయోజనం
- జీవనోపాధి ఏర్పడుతుంది.
- దైనందిన వ్యవహారాలు సక్రమంగా నిర్వహిస్తారు.
- సుఖజీవనం ఏర్పడుతుంది.
- స్నేహ సంబంధాలు కొనసాగడం
- విదేశాల్లో మనుగడ
- జ్ఞాన సముపార్జన
- సాహిత్య పరిజ్ఞానం

**బి) ఉద్దీపన ప్రయోజనం**

- రసానుభూతి
- సృజనాత్మకత
- సాహిత్య అభిరుచి
- ఇతర భాషలు నేర్చుకోవాలనే ఆసక్తి
- విజ్ఞానం పట్ల అభిరుచి

**2) సామాజిక ప్రయోజనం**

- నాగరికత అభివృద్ధి
- వాణిజ్య అభివృద్ధి
- సాంస్కృతిక అభివృద్ధి
- సమాజ అభివృద్ధి
- ఆవిష్కరణలు

**మాతృభాష – నిర్వచనాలు**

- తల్లి ఒడి నుంచి నేర్చుకునే భాష – మాతృభాష
- శిశువు తన సౌందర్య దృష్టిని, ఆనందానుభూతిని ఏ భాష ద్వారా వ్యక్తం చేశాడో అదే అతని మాతృభాష– గాంధీజీ
- శిశువు తన జాగ్రదావస్థలో ఏ భాషలో ఆలోచిస్తాడో, నిద్రావస్థలో ఏ భాషలో కలలు కంటాడో అదే అతడి మాతృభాష – బల్లార్డ్
- పరభాష ద్వారా నేర్చుకునే విద్య సోపానాలు లేని సౌధం వంటిది – రవీంద్రనాథ్ ఠాగూర్
- పరభాష పోత పాలు వంటిది, మాతృభాష తల్లి పాలు (దాది పాలు) వంటిది – కొమర్రాజు లక్ష్మణరావు
- మానవుడు శైశవ దశ నుంచి తన హావభావాలు, హాస్యం, క్రోధం, అనురాగాలు, ఆలోచనలను ఏ భాషాముఖంగా వ్యక్తపరుస్తాడో అదే అతడి మాతృభాష– గొడవర్తి సూర్యనారాయణ
- శిశువు పాఠశాలలో ప్రవేశించక ముందు ధారాళంగా మాట్లాడే భాష, శిశువు తన జీవితంలో అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో వ్యవహరించేది మాతృభాష– బ్లాచ్
- పిల్లల వయస్సు వికసించి విద్యను స్వతంత్రంగా అవగాహన చేసుకునే పరిపక్వత వచ్చేవరకు మాతృభాషలో బోధన జరగాలి– విశ్వనాథ సత్యనారాయణ
- ఆనందానుభూతితో పాటు జ్ఞానాన్ని కూడా పెంచుకోవడానికి సృష్టికర్త వలే కొత్త సృష్టిని సృష్టించడానికి సృజనాత్మక శక్తితో ఆలోచన చేయడానికి ఉపయోగపడేదే మాతృభాష– డబ్ల్యూఎం రైబర్న్

**మాతృభాషా లక్ష్యాలు – స్పష్టీకరణలు**

- విద్యార్థి విద్యా లక్ష్యం– విద్యార్థి మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేయడం
- మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేయడానికి కొన్ని రంగాల లక్ష్యాలను కనుక్కున్నారు.
  1) జ్ఞానాత్మక రంగం (Cognitive Development)
  2) భావావేశ రంగం (Affective Domain)
  3) మానసిక చలనాత్మక రంగం (Psycho motor Development)
- మొట్ట మొదటి సారి లక్ష్యాలను వర్గీకరించినవారు– బెంజిమన్ బ్లూమ్స్ (1956)
  1) టాక్సానమీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఆబ్జెక్టివ్స్ (టీఈవో): ది క్లాసిఫికేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ గోల్స్
  2) టీఈవో హ్యాండ్ బుక్–1. ఇది కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ గురించి వెల్లడించింది– బ్లూమ్స్, క్రాత్‌వోల్ (David Krathwohl)



- టీఈవో హ్యాండ్ బుక్–2 (1964) Affective Domain (భావావేశ రంగం)– డేవిడ్ క్రాత్‌వోల్
- టీఈవో హ్యాండ్ బుక్–3 – Psycho motor Development ఆర్‌హెచ్ దవే (1962), సింప్సన్ (1872), హెరో (1974)
- జ్ఞానాత్మక రంగంపై పరిశోధన చేసింది – బ్లూమ్
- భావావేశ రంగంపై పరిశోధన చేసింది – డేవిడ్ క్రాత్‌వోల్
- మానసిక చలనాత్మక రంగంపై పరిశోధన చేసింది– సింప్సన్, దవే, హేరో
- జ్ఞానాత్మక రంగంలోని లక్ష్యాలు– హెడ్ (మెదడు)తో పోలుస్తారు
- భావావేశ రంగంలోని లక్ష్యాలు– హార్ట్ (మనస్సు, హృదయం)తో పోలుస్తారు
- మానసిక చలనాత్మక రంగంలోని లక్ష్యాలు– హ్యాండ్ (చేతులు, కాళ్లు)తో పోలుస్తారు
- ఈ మూడింటిని 3H's అంటారు.

(కోడ్: రారా డేవిడ్ బావ బ్లూ జాకెట్ మాసిపోయింది ఉతికేసి తేరా)

1) **ఆశయాలు**
- వీటిని సాధించలేం

2) **గమ్యాలు (గోల్స్)**
- గమ్యాలు ఆశయాల నుంచి ఆవిర్భవించాయి.
- ఆశయాల విశదీకరణమే గమ్యాలు
- గమ్యాలు విద్యాప్రణాళిక తయారు చేయడానికి ఉపయోగపడతాయి.
- గమ్యాలకు మరొక పేరు ధ్యేయాలు, ప్రయోజనాలు
- విద్యాప్రణాళిక రూపకల్పనకు సహాయపడతాయి
- సుదీర్ఘకాలంలో విద్యా ప్రణాళిక ద్వారా సాధించవచ్చు.
- గమ్యాలు సాధన పాఠశాల ద్వారా సాధ్యం కాదు. వ్యవస్థ, సంబంధం ఉన్న అందరూ కలిసి సాధించాల్సి ఉంది.

**ఉదా:** ప్రజాస్వామ్య వ్యవస్థాపన, అంతర్జాతీయ సౌభ్రాతృత్వం, జాతీయ సమైక్యత

3) **ఉద్దేశాలు** (Aims)
- గమ్యాల నుంచి ఆవిర్భవించినవే ఉద్దేశాలు
- ఉద్దేశాలు విషయ ప్రణాళిక తయారీకి ఉపయోగపడతాయి.
- ఉద్దేశాలు విషయ ప్రణాళిక తయారీకి ఉపయోగపడతాయి.
- ఉద్దేశాలు సంవత్సర కాలంలో సాధించవచ్చు.
- ఉద్దేశాలు రెండు రకాలు.
  1) సామాన్య ఉద్దేశం
  2) ప్రత్యేక ఉద్దేశం
- సామాన్య ఉద్దేశం అనేది మొత్తానికి సంబంధించింది (స్థూల విషయాలు). **ఉదా:** తరగతి గదిలోని అందరి విద్యార్థులపై దృష్టి ఉంచడం
- ప్రత్యేక ఉద్దేశం అనేది ఒక విషయానికి సంబంధించింది. **ఉదా:** తరగతి గదిలో ఒక విద్యార్థిపై దృష్టి ఉంచడం

4) **లక్ష్యాలు**
- ఉద్దేశాల నుంచి ఆవిర్భవించినవి లక్ష్యాలు.
- లక్ష్యాలకు మరొక పేరు బోధనా లక్ష్యాలు.
- లక్ష్యాలు పాఠ్యప్రణాళిక తయారు చేయడానికి ఉపయోగపడతాయి.
- లక్ష్యాలు స్వల్పకాలానికి సంబంధించినవి.
- లక్ష్యాలను పరిశీలించవచ్చు. కొలవవచ్చు.
- లక్ష్యాలు మూల్యాంకనం చేయడానికి వీలుగా ఉంటాయి.
- లక్ష్యాలు రెండు రకాలు. అవి..
  1) సంవృత లక్ష్యం (Closed Objectives)
  2) వివృత లక్ష్యం (Open Objectives)
- సంవృత లక్ష్యంలో ఒక విషయాన్ని ఒకే వాక్యంలో చెబుతారు. **ఉదా:** భాను+ఉదయం= భానూదయం, ఉదా: ఆబ్జెక్టివ్ క్వశ్చన్
- వివృత లక్ష్యంలో ఒక విషయాన్ని అనేక వాక్యాల్లో చెబుతారు. **ఉదా:** దీనిలో భాను+ ఉదయం= భానూదయం. దీంతో పాటు సూత్రం చెప్పడం. **ఉదా:** ఎస్సే క్వశ్చన్

5) **స్పష్టీకరణ**
- బోధనా లక్ష్యాల సూక్ష్మరూపాలు– స్పష్టీకరణలు
- స్పష్టీకరణ అతిస్వల్ప కాలంలో సాధించవచ్చు.
- ప్రశ్నపత్రం తయారు చేయడానికి స్పష్టీకరణ ఉపయోగపడుతుంది.
- బోధన జరిగిందనడానికి సాక్ష్యాధారాలు స్పష్టీకరణలు.
- స్పష్టీకరణలను సామర్థ్యాలు అని కూడా పిలుస్తారు.
- బోధనా లక్ష్యాల మధ్య తేడాలను స్పష్టీకరణ చూపిస్తుంది.

**బిట్స్**

1. సుదీర్ఘ కాలానికి సంబంధించినవి?
   జ: గమ్యాలు
2. విషయ ప్రణాళిక తయారు చేయడానికి ఉపయోగపడేవి?
   జ: ఉద్దేశాలు
3. మా ఇల్లు అనే పదాన్ని విద్యార్థి మా+ఇల్లు అని చెప్పడం?
   జ: సంవృత లక్ష్యం

**బిట్స్**

1. భావావేశ రంగాన్ని అభివృద్ధి చేయడంలో తోడ్పడేవి? (2)
   1) సాంకేతిక 2) ఉద్దీపన
   3) వ్యక్తిగత 4) సామాజిక
2. బోధన జరిగింది అని చెప్పడానికి సాక్ష్యాధారం
   జ: స్పష్టీకరణ
3. భాషా ప్రయోజనాలను సాంకేతిక, ఉద్దీపన ప్రయోజనాలుగా విభజించింది ఎవరు?
   జ: రిచర్డ్, ఒగ్డెన్
4. ఉదాత్తత పొందిన ఇందిరాగాంధీ 'దోరతీ–నార్మన్' లేఖలు ఏ ప్రయోజనానికి సంబంధించింది? (1)
   1) ఉద్దీపన – లిఖిత రూపం– ప్రకాశం
   2) సాంకేతిక – లిఖిత రూపం– ఆత్మగతం
   3) సాంకేతిక– లిఖిత రూపం– ప్రకాశం
   4) సాంకేతిక– భాషణ రూపం– ప్రకాశం
5. వ్యక్తి రాసుకునే దినచర్య లేఖలు, ఆత్మీయులకు, వ్యక్తిగత లేఖలు, ఇతరులకు తెలియకుండా రాసే రచనల భాషా ప్రయోజనాలు ఏ కోవకు చెందుతాయి? (3)
   1) సాంకేతిక– అభివ్యక్తి– లిఖిత రూపం
   2) సాంకేతిక– గ్రహణం– వాగ్రూపం– ప్రకాశం
   3) ఉద్దీపన– అభివ్యక్తి– లిఖితరూపం– ఆత్మగతం
   4) ఉద్దీపన– గ్రహణం– వాగ్రూపం– ఆత్మగతం
6. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడే మాటలు ఏ కోవకు చెందుతాయి? (4)
   1) ఉద్దీపన– అభివ్యక్తి– భాషణం– ఆత్మగతం
   2) ఉద్దీపన– గ్రహణం– లేఖనం– ప్రకాశం
   3) సాంకేతిక– అభివ్యక్తి– భాషణం– ప్రకాశం
   4) ఉద్దీపన– అభివ్యక్తి– భాషణం– ప్రకాశం

నోట్: ఇక్కడ మోదీ తన మనసులోని భావాలను చెప్పారు. కాబట్టి ఇది ఉద్దీపన అవుతుంది.

7. ఉపాధ్యాయుడు పాఠం బోధించడం (ఇక్కడ టెక్స్ట్ బుక్‌లోని విషయాన్ని చెప్పడం)
   జ: సాంకేతిక– అభివ్యక్తి– భాషణం– ప్రకాశం
8. ఉద్దేశాల మాతృ స్థానం
   జ: గమ్యాలు

గణేష్
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్